# సాంఘిక అధ్యయనాలు- బోధన లక్ష్యాలు

1. ఆధునికతకు సాంఘికశాస్త్ర, సాంకేతిక మార్పులను ఆహ్వానించడం అనేది?
జ. సాంఘిక అధ్యయన బోధనా లక్ష్యం

2. ఆదర్శ పౌరసత్వాన్ని పెంపొందించడం?
జ. సాంఘిక అధ్యయన బోధనా లక్ష్యం

3. హక్కులను అనుభవిస్తూ, బాధ్యతలను నిర్వర్తించే సామర్థ్యాలను పెంపొందించడం?
జ. సాంఘిక అధ్యయన బోధనా లక్ష్యాలు

4. హింసావాదాన్ని, ఉగ్రవాదాన్ని, తీవ్రవాదాన్ని, ఆ భావాలను తిరస్కరించడం?
జ. సాంఘిక అధ్యయన బోధనా లక్ష్యాలు

5. దేశ తాత్విక విధానం, విద్యార్థి అవసరాలు, సమస్యలు, ప్రభుత్వ ఆశయాలు, అవసరాలు అనేవి?
జ. సాంఘిక అధ్యయన లక్ష్యాల ఆధారాలు, ప్రాతిపదికలు

6. మనో విజ్ఞాన సిద్ధాంతాల ఆధారంగా వేటిని సాధించవచ్చు?
జ. లక్ష్యాలు

7. తరగతి బోధన ద్వారా తరగతిలో సాధించేది?
జ. లక్ష్యాలు

8. పాఠ్యాంశాన్ని బట్టి మారుతూ ఉంటాయి. ఆచరణ యోగ్యంగా ఉంటాయి?
జ. లక్ష్యాలు

9. అభ్యసన ఫలితాల్లో కనిపించేవి?
జ. లక్ష్యాలు

10. బోధనకు మార్గదర్శకత్వం వహించేవి?
జ. లక్ష్యాలు

11. విద్యార్థి మంచి అభ్యసనం కోసం మనం ఆశించిన స్పందనలను ప్రణాళికలో స్పష్టంగా పేర్కొనడాన్ని ఏమంటారు?
జ. స్పష్టీకరణ

12. విద్యార్థి వికాసానికి ప్రతీకలు?

జ. స్పష్టీకరణాలు

13. బోధన- అభ్యసనకు ప్రాణం వంటిది?

జ. లక్ష్యాలు-స్పష్టీకరణ

14. బోధనా లక్ష్యాలను ఏమంటారు?

జ. ప్రవర్తనా లక్ష్యాలు

15. బోధన ప్రణాళిక రచనకు ప్రాణం వంటివి?

జ. లక్ష్యాలు - స్పష్టీకరణలు

16. బోధనా- అభ్యసనా లక్ష్యాలను ఎన్ని వర్గాలుగా విభజించారు, అవి?

జ. 3 1) జ్ఞాన లక్ష్యాలు 2) భావావేశ లక్ష్యాలు 3) మనోచలనాత్మక లక్ష్యాలు

17. జ్ఞాన లక్ష్యాలకు మూలం?

జ. జ్ఞానం, విషయ జ్ఞానం, వివేచనా జ్ఞానం

18. భావావేశ లక్ష్యాలకు మూలం?

జ. ఆసక్తి, అభిమతం, అభినందన

19. మనోచలనాత్మక లక్ష్యానికి మూలం?

జ. జ్ఞాన లక్ష్యాలను, భావావేశ లక్ష్యాలను ఆచరణలోకి తేవడమే

20. జ్ఞానాత్మక రంగంలోని లక్ష్యాలు?

జ. జ్ఞానం, అవగాహన, వినియోగం, నైపుణ్యం

21. జ్ఞానం, అవగాహన, వినియోగం, నైపుణ్యం అనేవి ఏ రంగానికి చెందిన లక్ష్యాలు?

జ. జ్ఞానాత్మక రంగం

22. అభిరుచి, వైఖరి, ప్రశంస అనేవి ఏ రంగానికి చెందిన లక్ష్యాలు?

జ. జ్ఞానాత్మక రంగం

23. లక్ష్యాల ద్వారా సాధించేవి?

జ. స్పష్టీకరణలు

24. ఎక్కడ, ఎప్పుడు, ఏమిటి, ఎవరు అనే ప్రశ్నలకు సమాధానాలు గ్రహించడం ఏ లక్ష్యం?

జ. జ్ఞానం

25. నూతన పదాలు, వాస్తవాలు, సూత్రాలు, సాధారణీకరణ, ధోరణులు, భావనలు ఏ లక్ష్యానికి సంబంధించినవి?

జ. జ్ఞానం

26. జ్ఞాన లక్ష్యానికి సంబంధించిన స్పష్టీకరణలు?

జ. 1) జ్ఞప్తికి తెచ్చుకోవడం 2) గుర్తించడం

27. విద్యార్థులు పేర్లు, పదాలు, తేదీలు గుర్తిస్తే ఇది ఏ లక్ష్యం?

జ. జ్ఞానం

28. అవగాహనకు సోపానం?

జ. జ్ఞానం

29. కుటుంబం, రాష్ట్రం, సమాజం, వంటి పదాల భావన ఏ లక్ష్యానికి సంబంధించింది?

జ. అవగాహన

30. పూర్వం నుంచి నేటి వరకు సమాజం పరిణామం చెందిన విధానం గురించి తెలుసుకోవడం?

జ. అవగాహన

31. వివిధ శీతోష్ణస్థితుల ప్రాంతాలు, ఆయా ప్రాంతాల్లో ప్రజలపై శీతోష్ణస్థితుల ప్రభావం ఏ లక్ష్యం?

జ. అవగాహన

32. సామాజిక సంస్థలు వాటితో ఉన్న సంబంధం ఏ లక్ష్యం?

జ. అవగాహన

33. విచక్షణ చేస్తాడు, వర్గీకరణ చేస్తాడు అనే స్పష్టీకరణాలు ఏ లక్ష్యానికి సంబంధించినవి?

జ. అవగాహన

34. దోషాలు కనుక్కోవడం ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణ?

జ. అవగాహన

35. దోషాలు సరిద్దిడం?

జ. అవగాహన

36. పోలికలు, భేదాలు తెలుపడం ఏ లక్ష్యానికి సంబంధించిన స్పష్టీకరణ?

జ. అవగాహన

37. సంబంధాలు గుర్తిస్తాడు, ఉదాహరణలిస్తాడు అనేవి ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణలు?

జ. అవగాహన

38. దత్తాంశాలను వ్యాఖ్యానించడం ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణ?

జ. అవగాహన

39. నూతన పోకడలు, ఆచరణల గురించి వివరించడం ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణ?

జ. అవగాహన

40. అధిక జనాభా సామాజిక సమస్యలకు మధ్య సంబంధాన్ని జతపరచడం ఏ లక్ష్యం?

జ. వినియోగం

41. మత సామరస్యం జాతి అభివృద్ధికి తోడ్పడుతుందని జోస్యం చెప్పడం?

జ. వినియోగం

42. సమస్యను విశ్లేషించి దాని కీలకమైన అంశాలను గుర్తించడం?

జ. వినియోగం

43. సమస్య పరిష్కారానికి తగిన జ్ఞానాన్నే ఎన్నుకోవడం?

జ. వినియోగం

44. తనకు తెలిసిన దానితో  సమస్య పరిష్కారానికి సంబంధం స్థాపించడం?

జ. వినియోగం

45. ఫలితాలను ఊహించడం?

జ. వినియోగం

46. జరుగబోయే ఫలితాలను చెప్పడం?

జ. వినియోగం

47. నూతన పరికల్పనను రూపొందించడం?

జ. వినియోగం

48. సేకరించిన సమాచారం సమస్య పరిష్కారానికి సరిపోతుందా? లేదా అనే వివేచన చేయడం?

జ. వినియోగం

49. వేగంగా, స్పష్టంగా, కచ్చితంగా ఓ పని చేయడాన్ని ఏమంటారు?

జ. నైపుణ్యం

50. పటాలు, చార్టులు, కాలపట్టికలు చదవడం?

జ. నైపుణ్యం

51. కోటలు, పిరమిడ్లు, పనిముట్ల నమూనాలు చక్కగా తయారు చేయగలగడం?

జ. నైపుణ్యం

52. వర్షమాపని, ఉష్ణమాపని వంటి పరికరాలు వినియోగించగలగడం?

జ. నైపుణ్యం

53. సమస్యకు సంబంధించిన సర్వే చేసి కచ్చితమైన సమాచారం సేకరించడం?

జ. నైపుణ్యం

54. సేకరించిన సమాచారాన్ని నివేదికగా తయారుచేసి చక్కగా ప్రదర్శించడం?

జ. నైపుణ్యం

55. ఓ అంశం పట్ల విద్యార్థి ఆచరణలో కనబరిచే ఆతృతను ఏమంటారు?

జ. అభిరుచి

56. రకరకాల నాణేలు సేకరించి, ఆల్బంగా తయారుచేయడం?

జ. అభిరుచి

57. పాఠశాలల్లో జరిగే వస్తు ప్రదర్శనశాలలను శ్రద్ధగా నిర్వహించడం?

జ. అభిరుచి

58. చారిత్రక, భౌగోళిక స్థలాలను దర్శించడం?

జ. అభిరుచి

59. ఆసక్తిగల అంశాలపై రచనలు చేయడం?

జ. అభిరుచి

60. వివిధ కళలు, కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటాడు?

జ. అభిరుచి

61. వ్యక్తిలో దాగి ఉన్న మహత్తరమైన శక్తులను వెలికితీసే సాధనమే ?

జ. విద్య

62. ఉత్తమ లక్షణం వ్యక్తపరిచే స్థితిని ఏమంటారు?

జ. వైఖరి

63. దేశభక్తి, నిజాయతీ, సహనం, సహకారం, పరోపకారం వంటివి దేనికి ఉదాహరణలు?

జ. వైఖరి

64. దేశభక్తిని కలిగి ఉండటం?

జ. వైఖరి

65. నూతన విషయాలను వాటి ప్రాముఖ్యాన్ని బట్టి ఆమోదించడం ఏ లక్ష్యం?

జ. వైఖరి

66. ఇతరుల అభిప్రాయాలను గౌరవించడం?

జ. వైఖరి

67. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమస్యలపై నిష్పక్షపాతంగా న్యాయన్యాయాలు చేయడం?

జ. వైఖరి

68. ప్రజల సమస్యలను సానుభూతితో పరిశీలిస్తాడు?

జ. వైఖరి

69. చట్టాలను గౌరవించడం, వివిధ జాతుల ప్రజల జీవనం పట్ల గౌరవం చూపడం?

జ. వైఖరి

70. సాంఘిక పౌర సంబంధమైన పనుల్లో ఇతరులకు సహకరించడం?

జ. వైఖరి

71. తోటివారిలోని ఉత్తమ లక్షణాలను గుర్తించి అభినందించడాన్ని ఏమంటారు?

జ. ప్రశంస

72. మన రాష్ట్ర, దేశ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రశంసించడం?

జ. ప్రశంస

73. మహనీయులు ఆచరించిన సిద్ధాంతాలను, సూత్రాలను ప్రశంసించడం?

జ. ప్రశంస

74. శాస్త్రజ్ఞుల, పరిశోధకుల గొప్పదనాన్ని ప్రశంసించడం?

జ. ప్రశంస

75. గొప్పవారి జీవిత చరిత్రలు చదివేటప్పుడు వారిలోని ఉన్నత వ్యక్తిత్వాన్ని అభినందిస్తూ బలహీనతను విమర్శించడం?

జ. ప్రశంస

76. వివిధ జాతులు, ప్రజల మధ్య పరస్పర సంబంధాన్ని ప్రశంసించడం?

జ. ప్రశంస

77. లక్ష్యాలను ఏ సంవత్సరంలో వర్గీకరించారు?

జ. 1948లో

78. లక్ష్యాల వర్గీకరణ ఎక్కడ చేశారు?

జ. బోస్టన్‌లో జరిగిన మానసిక శాస్త్రవేత్తల అసోసియేషన్ సభలో కళాశాల పరీక్షకులు

79. జ్ఞానాత్మక రంగంలో కృషిచేసినవారు?

జ. బెంజిమన్ ఎస్. బ్లూమ్

80. భావావేశరంగంలో కృషి చేసిన వారు?

జ. డేవిడ్ ఆర్. క్రాత్‌హోల్

81. మానసిక చలనాత్మక రంగంలో కృషి చేసినవారు?

జ. ఎలిజబెత్ సింప్సన్, ఆర్‌హెచ్ దవే, హారో

82. మనరాష్ట్రంలో జీవో నంబర్ 1781 ని ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?

జ. 1971 సంవత్సరంలో

83. జీవోనంబర్ 1781 ప్రకారం ఏయే తరగతులు తప్ప మిగిలిన అన్ని తరగతుల విద్యార్థులు పరీక్ష మార్కులతో నిమిత్తం లేకుండా ఉత్తీర్ణులయ్యే పద్ధతిని ప్రవేశపెట్టింది?

జ. 7, 10 తరగతులు

84. 1971 సంవత్సరంలో ముఖ్యమంత్రి?

జ. కాసు బ్రహ్మానంద రెడ్డి

85. విద్య పరమావధి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక రంగాలను అభివృద్ధి చేయడమే అని చెప్పింది?

జ. గాంధీజీ

86. మెదడుకు సంబంధించిన రంగం?

జ. జ్ఞాన రంగం

87. హృదయానికి సంబంధించిన రంగం?

జ. భావావేశ రంగం

88. కర్మేంద్రియాలకు సంబంధించిన రంగం?

జ. మానసిక చలనాత్మక రంగం

89. జ్ఞాన, భావావేశ, మానసిక, చలనాత్మక రంగాలను ఏమంటారు?

జ. 3H అంటే Head, Heart, Hands

90. మెదడుకు, ఆలోచనకు, ప్రవర్తనలకు సంబంధించిన రంగం?

జ. జ్ఞానాత్మక రంగం

91. జ్ఞానాత్మకరంగంలోని లక్ష్యాలను ఏ ప్రాతిపదికపై అమర్చారు?

జ. సరళం నుంచి క్లిష్టత

92. జ్ఞానాత్మక రంగంలోని లక్ష్యాలు?

జ. జ్ఞానం, అవగాహన, వినియోగం, విశ్లేషణ, సంశ్లేషణ, మూల్యాంకనం

93. జ్ఞానాత్మక రగంలోని మొట్టమొదట లక్ష్యం?

జ. జ్ఞానం

94. అతి సరళమైన లక్ష్యం?

జ. జ్ఞానం

95. నిజాలు, పదాలు, తేదీలు, వ్యక్తులు, పరిశోధనలు, పద్ధతులు, విధానాలు, వర్గీకరణలు గుర్తుపెట్టుకోవడం ఏ స్పష్టీకరణ?

జ. జ్ఞప్తికి తెచ్చుకోవడం

96. వివిధ శాస్త్రీయ పదాలకు సంబంధించిన జ్ఞానం, నిర్దిష్ట సంకేతాలను సంబంధించిన జ్ఞానం ఏ స్పష్టీకరణ?

జ. జ్ఞప్తికి తెచ్చుకోవడం

97. వివిధ వరుస క్రమాలు, నూతన ధోరణులకు సంబంధించిన జ్ఞానం?

జ. జ్ఞప్తికి తెచ్చుకోవడం

98. పోలికలు తెలపడం, వివరించడం, తర్జుమా చేయడం, వ్యాఖ్యానించడం ఏ లక్ష్యానికి సంబంధించినవి?

జ. అవగాహన

99. అనువదించడం, వ్యాఖ్యానించడం, ఎక్స్‌ట్రాపొలేషన్ అని 3 వర్గాలుగా విభజించిన లక్ష్యం?

జ. అవగాహన

100. ఓ స్థాయి అమూర్త భావన నుంచి మరో స్థాయికి మార్చడం?

జ. అనువదించడం

101. ఓ సంకేతాన్ని మరో పదం లేదా సంఖ్యగా మార్చడం?

జ. అనువాదం

102. వివిధ విషయాలను వివరించడం?

జ. వ్యాఖ్యానించడం

103. విద్యార్థి తన సొంత మాటల్లో యువతపై పాశ్చాత్య భావజాల ప్రభావం గురించి వివరించడం?

జ. వ్యాఖ్యానించడం

104. వివిధ ముగింపులను ఊహించే ప్రవర్తన?

జ. ఎక్స్ట్రాపొలేషన్

105. ప్రపంచీకరణతో మానవ సమాజాల్లో, ఆలోచనల్లో, సంబంధాల్లో వచ్చే మార్పులను ఊహించడం?

జ. ఎక్స్ట్రాపొలేషన్

106. ప్రస్తుత విద్యా వ్యవస్థలో ముఖ్యమైన లక్ష్యం?

జ. వినియోగం

107. విషయజ్ఞానాన్ని సందర్భోచితంగా వినియోగించి, సమస్యలను పరిష్కరించగలగడం?

జ. వినియోగం

108. విద్యార్థి తాను సంపాదించిన జ్ఞానాన్ని అంటే భావనలు, సత్యాలు, సూత్రాలు, సిద్ధాంతాలు నిత్య జీవితంలో ఉపయోగించే లక్ష్యం?

జ. వినియోగం

109. విద్యార్థి దేశ పటాలను ఆధారంగా చేసుకొని తమ ప్రయాణాన్ని చేయగలగడం ఏ లక్ష్యం?

జ. వినియోగం

110. ఓ స్థూలమైన విషయాన్ని అనేక సూక్ష్మ అంశాలుగా విడగొట్టి వాటి మధ్య తార్కిక సంబంధం, వ్యవస్థీకృత విధానం గురించి విద్యార్థులు తెలుసుకోవడం?

జ. విశ్లేషణ

111. జ్ఞానాత్మక రంగంలో సంక్లిష్టమైన లక్ష్యం?

జ. సంశ్లేషణ

112. వివిధ దత్తాంశాల ఆధారంగా నూతన విషయాల ఆవిష్కరణ?

జ. సంశ్లేషణ

113. వ్యాసాలు రాయడం, సిద్ధాంత వ్యాసాలను వ్యవస్థీకరించడం, క్రమబద్ధమైన భాషణనివ్వడం, నూతన పద్ధతులను కనుక్కొని సమస్యా పరిష్కారాలు చేయడం ఏ లక్ష్యం?

జ. సంశ్లేషణ

114. సముద్ర సామీప్యత, జనాభా, పరిశ్రమలు, సముద్ర మట్టం నుంచి ఎత్తు మొదలైన అంశాల ఆధారంగా ఓ ప్రదేశం అభివృద్ధి గురించి చెప్పగలగడం?

జ. సంశ్లేషణ

115. జ్ఞానాత్మకరంగంలో అత్యున్నత లక్ష్యం?

జ. మూల్యాంకనం

116. మంచి చెడులు, ఉత్తమ అధమాలు మధ్య తేడాలను గుర్తించగలగడం?

జ. మూల్యాంకనం

117. మితిమీరిన కంప్యూటర్ల వినియోగం ఎంతవరకు సమంజసమో నిర్ణయించగలగడం?

జ. మూల్యాంకనం

118. ఉద్వేగాలకు సంబంధించిన రంగం?

జ. భావావేశ రంగం

119. అభిరుచులు, విలువలు, వైఖరులు, దృక్పథాలు, అభినందన ఏ రంగానికి సంబంధించిన లక్ష్యాలు?

జ. భావావేశ రంగం

120. భావావేశ రంగంలోని దశలు?

జ. 5

121. గ్రహించడం, ప్రతిస్పందించడం, విలువ కట్టడం, వ్యవస్థాపన, శీలస్థాపనంఏ రంగానికి చెందినవి?

జ. భావావేశ రంగం

122. కొన్ని ఉద్దేపనలు లేదా దృగ్విషాయాలకు తగిన సునిశితత్వాన్ని ప్రదర్శించడం లేదా ఆయా ఉద్దీపనలు గ్రహించడానికి లేదా వాటిపై అవధానం చూపడానికి సంసిద్ధతను తెలియజేయడం?

జ. గ్రహించడం

123. వివిధ ప్రేరణలకు తగిన ప్రతిస్పందనలను కలుగ జేయడం?

జ. గ్రహించడం

124. ఇచ్చిన ప్రేరణలకు, మిగిలిన వాటికి మధ్య భేదాలను ఉప సుషుప్తావస్థలో కూడా గుర్తించ గలగడం?

జ. గ్రహించడం

125. పర్యావరణ కాలుష్యం వల్ల ఎదురయ్యే సమస్యలను అర్థం చేసుకోవడం ఏ లక్ష్యం?

జ. గ్రహించడం

126. విషయాన్ని తెలుసుకోవడం, గ్రహించడానికి ఇష్టపడడం, ఎన్నిక చేసిన లేదా నిబంధిత అవధానం అనేది దేని సోపానాలు?

జ. గ్రహించడం

127. విద్యార్థులతో ఆసక్తులు ఏ దశలోనే ఏర్పడుతాయి?

జ. ప్రతిస్పందించడం

128. వివిధ రకాల నాగరికతలను గురించి తెలుసుకోవాలనే ఆసక్తి, ప్రాచీన కట్టడాలను చూడాలనే ఆసక్తి?

జ. ప్రతిస్పందించడం

129. గ్రహించడం కంటే ఉన్నత క్రమానికి చెందింది?

జ. ప్రతిస్పందించడం

130. భావావేశరంగంలో మూడోది?

జ. విలువ కట్టడం

131. శాస్త్రీయ వైఖరులు, మూఢనమ్మకాలను విస్మరించడం, ఇతరులు చెప్పిన విషయాలను పరిశీలించడం తగిన అభిప్రాయాలను ఏర్పరచుకోవడం ఏ దశలో జరుగుతుంది?

జ. విలువ కట్టడం

132. అభినందించే గుణం ఏ దశలో ఏర్పడుతుంది?

జ. విలువ కట్టడం

133. విలువలను అంగీకరించడం, విలువలకు ప్రాధాన్యం ఇవ్వడం, విలువలకు అంకితం కావడం ఏ దశలో జరుగుతుంది?

జ. విలువ కట్టడం

134. విలువలు ఏ దశలో అభివృద్ధి చెంతుతాయి?

జ. వ్యవస్థాపన

135. ఏ దశలో విలువల మధ్య పోలికలు, సంశ్లేషణ జరుగుతుంది?

జ. వ్యవస్థాపన

136. మానవ సంబంధాలను మెరుగుపర్చుకోవడానికి వ్యక్తి బాధ్యతలను గుర్తించగలరు?

జ. వ్యవస్థాపన

137. జీవితతత్వం ఏ దశలో అభివృద్ధి చెందుతుంది?

జ. వ్యవస్థాపన

138. విలువలను ప్రవర్తనలో భాగంగా మార్చడం ఏ దశ?

జ. శీలస్థాపనం

139. కొన్ని ప్రత్యేక అభిప్రాయాలు, నమ్మకాలు, వైఖరులతో కూడిన ప్రవర్తన ఏర్పడే స్థాయి?

జ. శీలస్థాపనం

140. ఏ దశలో వైవిధ్యం కలిగిన వివిధ కృత్యాలను నేర్చుకోవడం , ఓ నిర్దిష్ట ప్రవర్తనా నమూనాను వైయక్తిక, సాంఘిక, భావోద్రేక సర్దుబాటు ద్వారా సాధారణ సర్దుబాటు రీతికి పెంపొందించడం జరుగుతుంది?

జ. శీలస్థాపనం

141. ఏ దశలో విలువ లేదా విలువల సమన్వయంతో శీలస్థాపన చేయడం, తద్వారా సాధారణీకరణ సమితిని పెపొందించుకోవడం, తర్వాత శీలస్థాపనం జరుగుతుంది?

జ. శీలస్థాపనం

142. కండరాలు, నరాల సమన్వయంతో కూడినది?

జ. మానసిక చలనాత్మక రంగం

143. కండరాల చలనం ఇమిడి ఉన్న రంగం?

జ. మానసిక చలనాత్మక రంగం

144. అనుకరణ, హస్తలాఘవం, సునిశితత్వం, సమన్వయం, సహజీకరణం ఏరంగంలోని నైపుణ్యాలు?

జ. మానసిక చలనాత్మక రంగం

145. నైపుణ్యాలు సాధించడంలో అత్యున్నత పాత్ర వహించేది?

జ. అనుకరణ

146. విద్యార్థులు ఇతరులు చేసే పనిని దేని ద్వారా చేయడం నేర్చుకుంటారు?

జ. అనుకరణ

147. దేనితో విద్యార్థికి తను చేసే కృత్యం మీద ఎటువంటి నియంత్రణ ఉండదు?

జ. అనుకరణ

148. విద్యార్థి నిష్పాదనలు అసంపూర్ణాలుగాను, అపరిపక్వంగాను ఉండే లక్ష్యం?

జ. అనుకరణ

149. అంతర్గత ప్రేరణతో ప్రారంభమయ్యే లక్ష్యం?

జ. అనుకరణ

150. ఓ కార్యాన్ని లేదా పనిని చేయడం అనే ప్రభోదం పొందడం ఏ లక్ష్యంలోని ముఖ్యాంశం?

జ. అనుకరణ

151. వినడం, చూడడం, ముట్టుకోవడం, రుచి, వాసన వంటి జ్ఞానేంద్రియాల వినియోగం ద్వారా జరిగేది?

జ. అనుకరణ

152. మార్గదర్శక సూత్రాలననుసరించి సరైన మార్గాన్ని ఎన్నుకొని కార్యాచరణలో పెట్టడమే?

జ. హస్త లాఘవం

153. కేవలం పరిశీలన వల్ల, అనుకరణ రీతుల్లోనే కాకుండా ఇచ్చిన సూచనలకనుగుణంగా విద్యార్థి కృత్యాలను నైపుణ్యంతో నిష్పాదన చేయగల శక్తిని ఏ దశలో పొందుతారు?

జ. హస్త లాఘవం

154. దిశలను అనుసరించడం, కృత్యాలను సాధన చేయడం, పరికరాలను జాగ్రత్తగా ఉపయోగించడం ఏ నైపుణ్యం?

జ. హస్త లాఘవం

155. సంక్షిష్ట ప్రక్రియలో ఇమిడి ఉన్న అనేక పరికర్తలను నిష్పాదన చేసి, అన్నిటికీ తగిన సాధన చేయగల సామర్థ్యమే ?

జ. సునిశితత్వం

156. ప్రయోగాలు చేసేటప్పుడు, పరిశీలన లు జరిపేటప్పుడు కచ్చితంగా రీడింగులు తీసుకోవడం ఏ లక్ష్యం?

జ. సునిశితత్వం

157. సులభమైన రీతిలో నిష్పాదన చేయగల సామర్థ్యంతో అలాంటి వివిధ కృత్యాలకు సంబంధానుగుణంగా ఓ వరుస క్రమంలో అమర్చి వాటి మధ్య సమన్వయాన్ని కలుగజేసే శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవడం ఏ దశలో జరుగుతుంది?

జ. సమన్వయం

158. కృత్యాలను వేగంగా, సకాలంలో కచ్చితంగా తన అధీనంలో చేయగల నైపుణ్యం?

జ. సమన్వయం

159. మానసిక చలనాత్మకరంగంలో అత్యున్నత లక్ష్యం?

జ. సహజీకరణం

160. ఏ కృత్యాన్నైనా, అప్రయత్నంగా, తనంత తానుగా అతి సహజంగా ఎటువంటి తడబాటు లేకుండా చేయడాన్ని ఏమంటారు?

జ. సహజీకరణం

161. సహజంగా, సులభంగా ఎటువంటి తడబాటు లేకుండా పటాలు గీయడం, పటంలో ప్రదేశాలను గుర్తించడం?

జ. సహజీకరణం

162. బోధనా లక్ష్యాల కోసం వేటిని నిర్దేశిస్తారు?

జ. స్పష్టీకరణాలను లేదా ప్రవర్తనా లక్ష్యాలను

163. స్పష్టంగా, నిర్దిష్టంగా ఉండేవి?

జ. బోధనా లక్ష్యాలు

164. విద్యా లక్ష్యాల సాధనకు తోడ్పడేవి?

జ. బోధనా లక్ష్యాలు

165. విద్యార్థి ప్రవర్తనలో అంటే ఆలోచించే రీతిలో, మాట్లాడే విధానంలో పనిచేసే తీరులో, వైఖరుల్లో వచ్చే మార్పులు ?

జ. పరివర్తన లేదా ప్రవర్తన మార్పులు

166. అభ్యసనా కార్యక్రమం అయిపోయిన తర్వాత విద్యార్థి ఏమి చేయగల్గుతున్నాడనే దానిని మాత్రమే వివరిస్తుంది?

జ. ప్రవర్తనా లక్ష్యం

167. విద్యార్థి సమాజ ప్రగతి భౌగోళిక శాస్త్ర సాంకేతికత, పరిసరాల మార్పుపై ఆధారపడి ఉందన్న సంగతి గ్రహించడం?

జ. ప్రవర్తనా లక్ష్యం

168. విద్యార్థి సాంఘిక జీవనం, దాని అభివృద్ధి సమస్యల్లో ఆసక్తితో పాల్గొనడం?

జ. ప్రవర్తనా లక్ష్యం

169. విద్యార్థికి ప్రజాస్వామ్య జీవనం పట్ల, మతాల పట్ల విశ్వాసం, నమ్మకం ఉండటం?

జ. ప్రవర్తనా లక్ష్యం

170. విద్యార్థుల ఆసక్తి, అభిరుచులు, సృజనాత్మకతలను పెంపొందించడానికి తోడ్పడేవి?

జ. ప్రవర్తనా లక్ష్యం

171. విద్యార్థుల స్వేచ్ఛను, స్వీయ సామర్థ్యాలను నియంత్రణ చేసేవి?

జ. ప్రవర్తనా లక్ష్యాలు

172. విద్యార్థులు పాలు పంచుకునే గుణానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వాలి గాని లక్ష్యసాధనకు కాదని చెప్పింది?

జ. జాన్సన్

173. విలువల వర్గీకరణలో స్పష్టత, సంతృప్తి లేదు అని చెప్పింది?

జ. ఆర్న్‌వెల్